సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
SK1 one NEWS HD
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 63 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | ఆదివారం 24-05-2026

- ★వివేకా హత్య నుంచి అభివృద్ధిపై వేటు వరకు ప్రస్తావన
- ★సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం అంటూ వ్యాఖ్య
- ★గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అని పిలుపు
- ★చిత్తూరు జిల్లా కంద్రిగలో సంజీవని కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ★హారమే ఔషధం, వంటగది ఒక ఔషధశాల అని ఉద్ఘాటనన
- ★ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ఆరోగ్య పథకం ప్రారంభం
- ★రాష్ట్రంలో వైద్యరంగానికి రూ. 19,305 కోట్లు కేటాయించామని వెల్లడి
- ★నీటి సంరక్షణతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు, పచ్చదనం పెరిగాయని వివరణ
- ★సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి క్యాలెండర్ విడుదల చేశామని స్పష్టం


### అది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే..

## ఇవిగో 11 నిదర్శనాలు

**వాళ్లే అదృష్టవంతులు.. నా వరకు నేను ఆహార నియమాలు పాటిస్తాను**

**చిత్తూరు జిల్లా కంద్రిగలో సంజీవని సభ**

**వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన చంద్రబాబు**



"ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కంద్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే మిగతా 2లో

## హోం మంత్రి అనిత నియోజకవర్గంలో హేయం

దళిత మైనర్ బాలికపై వేధింపు దారుణం
అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా?
పాయకరావుపేటలో 11 ఏళ్ల దళిత బాలికను కాళ్ళు, చేతులు కట్టేసి తీవ్రంగా హింసించారు
ఈ ఘటనపై హోం మంత్రి స్పందించకపోవడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
బాధిత బాలికను పరామర్శించేందుకు తీరిక లేదా?
కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ కరువు



హోం మంత్రి వంగలపూడి అనిత సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలో 11 ఏళ్ల దళిత మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోందని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె మండిపడ్డారు. విశాఖపట్నం నగరం మద్దిపాలెంలోని వైయస్ఆర్‌సీపీ సిటీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె.. హోం మంత్రి మిగతా 2లో

### ఆ కేసులో జగన్ హస్తంపై ఓపెన్ పోలింగ్ పెట్టాలి



- ❄వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ❄మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రౌడీషీట్ ఉందని విమర్శించారు.
- ❄ఓ కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి డబ్బు గడించిన చరిత్ర రాజారెడ్డిదని ఎద్దేవా చేశారు.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రౌడీషీట్ ఉందని విమర్శించారు. ఓ కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి డబ్బు గడించిన చరిత్ర రాజారెడ్డిదని ఎద్దేవా చేశారు. మిగతా 2లో

### నాలుగు వారాల్లో

## సమస్యను పరిష్కరించుకోవాలి

**ఎమ్మెల్యేకు పవన్ సూచన**

- 200 ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్
- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సమావేశమయ్యారు.
- పోలవరం ఎమ్మెల్యేగా ఆయన పని తీరుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు.
- పోలవరం నియోజకవర్గ పరిధికి సంబంధించి పార్టీ దృష్టికి వచ్చిన విషయాలు, ఆరోపణలపై ఎమ్మెల్యేను పవన్ వివరణ అడిగినట్లు తెలుస్తోంది.



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. పోలవరం ఎమ్మెల్యేగా ఆయన పని తీరుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. పోలవరం నియోజకవర్గ పరిధికి సంబంధించి మిగతా 2లో

### మహానాడు పండుగలా జరపాలి..

## అందరం కలిసికట్టుగా పనిచేయాలి

**ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు**

- క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ
- 'స్త్రీ శక్తి మహానాడు' థీమ్‌తో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు
- మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం



తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా విజయవంతం చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. హైబ్రిడ్ విధానంలో మిగతా 2లో

### సేవా తీర్థ్‌లో మోడీతో మార్కో రూబియో భేటీ..

## గంటకుపైగా కీలక చర్చలు



- ⌘'ప్రజలపై ఆర్థిక ఒత్తిడి పడొద్దు'.. కీలక రంగాలపై ప్రధాని మోడీ స్పెషల్ ఫోకస్!
- ⌘అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో శనివారం ఢిల్లీలో ప్రధాని మోడీతో కీలక సమావేశం అయ్యారు.
- ⌘ఢిల్లీలోని 'సేవా తీర్థ్'లో జరిగిన ఈ భేటీ గంటకుపైగా కొనసాగింది. శనివారం ఉదయం కోల్‌కతాలో పర్యటించిన అనంతరం నేరుగా ఢిల్లీకి వచ్చి ప్రధాని మోడీని కలిశారు.

అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో శనివారం ఢిల్లీలో ప్రధాని మోడీతో కీలక సమావేశం అయ్యారు. ఢిల్లీలోని 'సేవా తీర్థ్'లో జరిగిన ఈ భేటీ గంటకుపైగా కొనసాగింది. శనివారం ఉదయం కోల్‌కతాలో పర్యటించిన అనంతరం నేరుగామిగతా 2లో మిగతా 2లో

## అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ రాజీనామా

- ఇరాన్‌పై యుద్ధం, మిడిల్ ఈస్ట్ సంక్షోభం మధ్య అమెరికాలోమరో కీలక పరిణామం చోటు చేసుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంత్రివర్గం నుంచి కీలక వ్యక్తి తప్పుకున్నారు.
- అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ (డీఎన్ఐ) పదవికి తులసి గబ్బార్డ్ (45)రాజీనామా చేశారు.



ఇరాన్‌పై యుద్ధం, మిడిల్ ఈస్ట్ సంక్షోభం మధ్య అమెరికాలోమరో కీలక పరిణామం చోటు చేసుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంత్రివర్గం నుంచి మిగతా 2లో

## ట్రంప్, నెతన్యాహులను హతమారిస్తే రూ. 480 కోట్లు : ఇరాన్

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులను హతమార్చిన వారికి 58 మిలియన్ డాలర్ల (సుమారు 50 మిలియన్ యూరోలు, రూ. 480 కోట్ల ) బహుమతి (బౌంటీ) ప్రకటించే దిశగా ఇరాన్ పార్లమెంట్ ఒక బిల్లును సిద్ధం చేస్తోందని 'ఇరాన్ వైర్', 'ది టెలిగ్రాఫ్ యూకే' నివేదికల ఆధారంగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులను హతమార్చిన వారికి 58 మిలియన్ డాలర్ల (సుమారు 50 మిలియన్ యూరోలు, రూ. 480 కోట్ల ) బహుమతి (బౌంటీ) ప్రకటించే దిశగా ఇరాన్ పార్లమెంట్ మిగతా 2లో

### ఆస్తి కోసం తల్లి, చెల్లిని తరిమేశాడు..

## జగన్ వ్యక్తిత్వం అది



- ❖గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్తగా తాను చాలా అమాయకుణ్ణి, అహింసావాదిని అంటూ మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ సెటైర్ విసిరారు.
- ❖జగన్ పూర్వీకుల చరిత్ర, ఆయన చరిత్ర ఏంటి అనేది ప్రపంచంలో అందరికీ తెలుసన్నారు.

గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్తగా తాను చాలా అమాయకుణ్ణి, అహింసావాదిని అంటూ మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ సెటైర్ విసిరారు. మిగతా 2లో

- ➢పొదుపు చర్యల పేరుతో చంద్రబాబు చెప్పేవన్నీ సోది కబుర్లేనని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు.
- ➢తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు వైఎస్ జగన్ సమాధానమిస్తూ.. 'చంద్రబాబు చెప్పే మాటలు ఆయన కొడుకు, దత్తపుత్రుడు వినరు.
- ➢ఒక్కొక్కరికీ ఒక్కో ప్రైవేటు చాపర్.. ఒక్కో ప్రైవేటు విమానం ఉన్నాయి
- ➢గన్నవరం, హైదరాబాద్ ఎయిర్ పోర్టులకు వెళ్లి చూస్తే 3 విమానాలు, 3 చాపర్‌లు కన్పిస్తాయి.
- ➢ఇంధన పొదుపు పేరిట వాళ్లు చెప్పేవన్నీ సోది కబుర్లే. ఇవేమీ వాళ్లకు వర్తించవు. ఆ సోది వినమని ప్రజల చెవిలో పువ్వులు పెడతారు' అని ఎద్దేవా చేశారు.
- ➢'ప్రజాస్వామ్యంలో ఏదైతే విత్తుతామో అవే పండుతాయి. మీరు ఈ పొద్దున ఏం చేస్తున్నారో రేప్పొద్దున ఇవన్నీ వాళ్లకు చుట్టుకుంటాయి.

### ఒక్కొక్కరికి ఒక్కో ప్రైవేటు చాపర్..

## ఒక్కో ప్రైవేటు విమానం

**పొదుపు పేరుతో చెప్పేవన్నీ సోది కబుర్లే**

**చంద్రబాబు మాటల్ని ఆయన పుత్రుడు, దత్తపుత్రుడు వినరు**

**ఎవరి నోటినుంచైనా అవే మాటలు వస్తాయి**



పొదుపు చర్యల పేరుతో చంద్రబాబు చెప్పేవన్నీ సోది కబుర్లేనని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు వైఎస్ జగన్ సమాధానమిస్తూ.. 'చంద్రబాబు చెప్పే మాటలు ఆయన కొడుకు, దత్తపుత్రుడు వినరు. ఒక్కొక్కరికీ ఒక్కో ప్రైవేటు చాపర్.. ఒక్కో ప్రైవేటు విమానం ఉన్నాయి. గన్నవరం, హైదరాబాద్ మిగతా 2లో

### పీఎన్‌జీపై విస్తృత ప్రచారం: మంత్రి నాదెండ్ల



- ⏩వంటగ్యాస్ కోసం వినియోగిస్తున్న ఎల్పీజీ సిలిండర్లకు ప్రత్యామ్నాయంగా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వైపునకు వినియోగదారులను మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వివిధ శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు.
- ⏩దీనిపై గ్యాస్ కంపెనీలు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే దిశగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

వంటగ్యాస్ కోసం వినియోగిస్తున్న ఎల్పీజీ సిలిండర్లకు ప్రత్యామ్నాయంగా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వైపునకు వినియోగదారులను మార్చే ప్రక్రియను మిగతా 2లో

## అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ రాజీనామా

కీలక వ్యక్తి తప్పుకున్నారు.అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ (డీఎన్ఐ) పదవికి తులసి గబ్బార్డ్ (45)రాజీనామా చేశారు. ఇది జూన్ 30, 2026 నుండి అమలులోకి వస్తుంది. తన రాజీనామా విషయాన్ని ఆన్‌లైన్ పంచుకున్నారు.తన భర్త అబ్రహాంకు అరుదైన రకమైన ఎముక క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, ఆయన్ను దగ్గరుండి తీసుకోవాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాబోయే వారాలు, నెలల్లో ఆయన చికిత్స మరింత క్లిష్టంగా ఉండబోతోంది. కొన్ని చాలెంజెస్ ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే ఈ పోరాటంలో ఆయన పక్కన ఉండి, పూర్తి మద్దతు ఇవ్వడానికే తాను ప్రజా సేవ నుంచి తప్పుకోవాల్సి వస్తోందని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా గత ఏడాదిన్నరగా తనపై ఉంచిన నమ్మకానికి విశ్వాసానికి అధ్యక్షుడు ట్రంప్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆమె ప్రకటన "మా పదకొండు సంవత్సరాల వివాహ జీవితంలో అబ్రహాం నాకు ఒక ఆసరాగా నిలిచాడు .తూర్పు ఆఫ్రికాలో జాయింట్ స్పెషల్ ఆపరేషన్స్ మిషన్‌లో నేను పాల్గొన్నప్పుడు, అనేక రాజకీయ ప్రచారాలలో, మరియు ఇప్పుడు ఈ పదవిలో నా సేవలో కూడా స్థిరంగా నిలబడ్డాడు. అతని బలం, ప్రేమే ప్రతి సవాలులో నన్ను స్థిరంగా నిలబెట్టాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో తన బాధ్యతలను నిర్వర్తించలేను..అలాగే ఈ పోరాటాన్ని ఒంటరిగా ఎదుర్కోనేలా చేయడం భావ్యం కాదు" అని ఆమె వెల్లడించారు.

## ట్రంప్, నెతన్యాహులను హతమారిస్తే రూ. 480 కోట్లు : ఇరాన్

ఒక బిల్లును సిద్ధం చేస్తోందని 'ఇరాన్ వైర్', 'ది టెలిగ్రాఫ్ యూకే' నివేదికల ఆధారంగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఇరాన్ పార్లమెంట్‌కు చెందిన 'నేషనల్ సెక్యూరిటీ అండ్ ఫారిన్ పాలసీ కమిటీ' చైర్మన్ ఇబ్రహీం అజీజీ ఈ బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. దీనికి "కౌంటర్-యాక్షన్ బై ది మిలిటరీ అండ్ సెక్యూరిటీ ఫోర్సెస్ ఆఫ్ ది ఇస్లామిక్ రిపబ్లిక్" అని పేరు పెట్టినట్టు తెలుస్తోంది. .ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిటీ చైర్మన్ ఇబ్రహీం అజీజీ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిగిన వైమానిక దాడుల్లో అప్పటి ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించారు. ఇతనితోపాటు పలువురు కుటుంబ సభ్యులు కూడా హతమయ్యారు. ప్రస్తుత సుప్రీం లీడర్ తీవ్ర గాయాలు పాలుకావడానికి కూడా ఈ దాడులే కారణమని అంచనా. ఈ దాడులకు ప్రతీకారంగా ట్రంప్, నెతన్యాహులను హతమార్చడానికి రివార్డులను ప్రతిపాదించే ఈ బిల్లుపై ఇరాన్ పార్లమెంట్ త్వరలోనే ఓటింగ్ నిర్వహించనుంది. ఖమేనీ హత్యలో పాత్ర ఉన్నందుకు గాను ట్రంప్, నెతన్యాహు, మరియు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ "ప్రతీకార చర్య" తీసుకోవాలని అజీజీ పేర్కొన్నట్లు ఇరాన్ వైర్ తెలిపింది. జాతీయ భద్రతా కమిషన్ లోని మరొక సభ్యుడు మహమూద్ నబవియాన్ కూడా, ట్రంప్, నెతన్యాహులను "నరకానికి పంపే" ఎవరికైనా బహుమతులు ఇచ్చే బిల్లుపై తమ పార్లమెంట్ త్వరలోనే ఓటు వేస్తుందని ప్రకటించారు.

మసాఫ్ మీడియా : 'కిల్ ట్రంప్' ప్రచారం ,సైబర్ గ్రూప్ ప్రకటనఇరాన్ ప్రభుత్వ అనుకూల మీడియా సంస్థ 'మాసఫ్' కొన్ని రోజుల క్రితమే ఒక ప్రకటన చేస్తూ, ఇస్లామిక్ ప్రభుత్వం "కిల్ ట్రంప్" అనే ప్రచారం కోసం 50 మిలియన్ల డాలర్ల ఆర్థిక వనరులను సమకూర్చుకుందని పేర్కొంది.

హండాలా హ్యాకింగ్ గ్రూప్: అంతకుముందు, ఇరాన్ ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ వార్‌ఫేర్ గ్రూప్ "హండాలా" కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా న్యాయ శాఖ తమ గ్రూప్ సభ్యుల సమాచారం కోసం 10 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించినందుకు ప్రతిస్పందనగా... "అణచివేత, అవినీతికి ప్రధాన సూత్రధారులు" అయిన ట్రంప్ మరియు నెతన్యాహులను అంతమొందించడానికి తాము ఈ వనరులను కేటాయించామని హండాలా క్లెయిమ్ చేసింది. ఈ ఇద్దరు దేశాధినేతలపై "ప్రత్యక్ష చర్య" తీసుకునే ఏ వ్యక్తికైనా లేదా సమూహానికైనా ఈ డబ్బు చెల్లిస్తామని ఆ హ్యాకింగ్ గ్రూప్ పేర్కొంది. ఇరాన్ ప్రతిపాదించిన ఈ బౌంటీ (రివార్డు) చట్టం, గతంలో వారు చేసిన మతపరమైన ఫత్వాలు లేదా ప్రచారాల కంటే చాలా ప్రమాదకరమైనదిగా భావిస్తున్నారు.గతంలో ఇరాన్ కేవలం మతపరమైన ఫత్వాలు లేదా ప్రచారాల ద్వారా మాత్రమే ఇలాంటి హెచ్చరికలు చేసేది. కానీ ఇప్పుడు ఏకంగా పార్లమెంట్‌లో చట్టబద్ధంగా బౌంటీ బిల్లును తీసుకురావాలని చూడటం అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ (ఒప్పందాన్ని తీవ్ర ముప్పులోకి నెడుతుందని భావిస్తున్నారు.

## ఆ కేసులో జగన్ హస్తంపై ఓపెన్ పోలింగ్ పెట్టాలి: సీఎం రమేశ్

ఈరోజు (శనివారం) అమరావతి వేదికగా మీడియాతో ఎంపీ రమేశ్ మాట్లాడారు. ఓ మైన్ ఓనర్‌ను అంతమొందించి రాజారెడ్డి గనులు దక్కించుకుని ధనవంతుడయ్యారని విమర్శించారు. పులివెందులలో రాజారెడ్డి చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని చెప్పుకొచ్చారు. వైఎస్ ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని... ఈ విషయంలో జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సెటైర్లు గుప్పించారు.వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాన్ని, మాజీ మంత్రి వివేకారెడ్డి మరణాన్ని జగన్ వేరేలాగా చిత్రీకరిస్తున్నారని ఎంపీ రమేశ్ అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ హస్తం ఉందా..?, లేదా..? అనేది ఓపెన్ పోల్ పెట్టాలని సవాల్ చేశారు. ఈ కేసుతో జగన్‌కి సంబంధం లేదని వస్తే తాను రాజకీయాలు వదిలేస్తానని ఛాలెంజ్ చేశారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాల గురించి తెలిసిపోయిందని.. అందుకే ఆయన ఇప్పుడు తాను మంచివాడిని అని చెబుతున్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ విచారణ చేసి భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసిందని ప్రస్తావించారు. ఎస్టీ కులాన్ని అడ్డుపెట్టుకుని రాజారెడ్డి దోపిడీలు చేశారని.. ఇలా పోలీసుల రికార్డుల్లో కూడా ఉందని గుర్తుచేశారు. పులివెందులలో పార్నపల్లి గ్రామంలో రాజారెడ్డి చేసిన ఆకృత్యాలకు ఇంకా సజీవ సాక్షులు ఉన్నారని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి ఎందరినో రాజకీయ లబ్ధి కోసం హత్య రాజకీయాలు చేశారని ఆరోపించారు. రాజారెడ్డిని హత్య చేసింది ఆయన వల్ల ఇబ్బంది పడిన బాధితులేనని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి మీద రౌడీషీట్ సహా పలు కేసులు గతంలో ఉన్నాయని ప్రస్తావించారు. ఆ సమయంలో చంద్రబాబు సీఎం కాదని.. టీడీపీ ప్రభుత్వమే లేదని ఎంపీ సీఎం రమేశ్ పేర్కొన్నారు.

## సేవా తీర్థ్‌లో మోడీతో మార్కో రూబియో భేటీ.. గంటకుపైగా కీలక చర్చలు

ఢిల్లీకి వచ్చి ప్రధాని మోడీని కలిశారు. ఈ సమావేశంలో అజిత్ దోవల్, జైశంకర్, ఇక భారత్‌లో అమెరికా రాయబారి అయిన సెర్గియా గోర్ పాల్గొన్నారు. ఇక గతేడాది అమెరికా విదేశాంగ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రూబియో భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడంతో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది.ఇక భేటీకి సంబంధించిన వివరాలను సెర్గియా గోర్ ఎక్స్‌లో వెల్లడించారు. అందుకు సంబంధించిన ఫొటోను కూడా పోస్ట్ చేశారు. "ప్రధాని మోడీతో జరిగిన సమావేశంలో రూబియోతో కలిసి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతికత రంగాల్లో అమెరికా-భారత సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై మేము ఫలప్రదమైన చర్చలు జరిపాం. ఈ చర్చలు రెండు దేశాలను పటిష్టం చేయడంతో పాటు, స్వేచ్ఛాయుత, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంత పురోగతికి దోహదపడతాయి. అమెరికాకు భారతదేశం ఒక అత్యంత కీలకమైన భాగస్వామి!."గా పేర్కొన్నారు.ఇక శనివారం ఉదయం కోల్‌కతా చేరుకున్న మార్కో రూబియో అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఢిల్లీకి చేరుకుని ప్రధాని మోడీతో సమావేశమయ్యారు. భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం, ఇంధనం, పెట్టుబడులు, ఆధునిక సాంకేతిక రంగాల్లో సహకారం వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం.అలాగే ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రక్షణ రంగ సహకారం పెంపు, ఇంధన భద్రత వంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

## ఆస్తి కోసం తల్లి, చెల్లిని తరిమేశాడు.. జగన్ వ్యక్తిత్వం అది

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పూర్వీకుల చరిత్ర, ఆయన చరిత్ర ఏంటి అనేది ప్రపంచంలో అందరికీ తెలుసన్నారు. ఎన్ని దారుణాలు చేశారో, ఎన్ని హత్యలు చేశారో రాయలసీమలో ఏ గడపని అడిగినా చెప్తారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారని వ్యాఖ్యానించారు. అటువంటి రాజారెడ్డి పోలికలు తనకొచ్చాయని చెప్పుకున్న వ్యక్తి జగన్ అంటూ దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చేసిన అరాచకాలు కళ్లారా చూశామని మంత్రి అన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని.. తన వ్యాపారానికి అడ్డుగా ఉన్న ప్రతి ఒక్కరినీ హతమార్చారని జగన్‌పై మంత్రి ఆరోపణలు గుప్పించారు. పరిటాల రవితో సహా ఎంతోమందిని హత్య చేశారన్నారు. అమరనాథ్ గౌడ్, సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం విషయంలో ఏమైందో అందరికీ తెలుసన్నారు. 'తల్లిని తరిమేశాడు.. చెల్లిని ఆస్తి కోసం తరిమేశాడు.. అతని వ్యక్తిత్వం అలాంటిది' అంటూ వ్యాఖ్యానించారు. బాబాయ్ హత్య కేసుపై సీబీఐ వచ్చి ఎంక్వైరీ చేస్తుంటే.. తన పార్టీ ఎంపీని కాపాడేందుకు సీబీఐ అధికారులపైనే దాడి చేసి తరిమేశారని మండిపడ్డారు.వైఎస్ సునీత ఆవేదన కనిపించటం లేదా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా చేసిన ఐదేళ్లలో బాబాయ్‌ను హత్య చేసిన వ్యక్తిని కనుక్కోలేకపోయారా అని నిలదీశారు. తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే స్థితిలో ఏపీ ప్రజలు లేరన్నారు. ఇప్పుడు ఆ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. 'ఈరోజు రాష్ట్రం సుభిక్షంగా ఉంది. పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. యువత హ్యాపీగా ఉంది. ఉద్యోగాలు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందన్న ఆనందంలో ప్రజలు ఉన్నారు' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## పీఎన్‌జీపై విస్తృత ప్రచారం: మంత్రి నాదెండ్ల

వేగవంతం చేయాలని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వివిధ శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. దీనిపై గ్యాస్ కంపెనీలు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే దిశగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. అన్ని జిల్లాల్లో ప్రచార జాతాలు నిర్వహించాలని కోరారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, పీఎన్‌జీ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. రవాణా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. మనోహర్ మాట్లాడుతూ.. అన్నదానం జరిగే పెద్ద ఆలయాల్లో తప్పనిసరిగా పీఎన్‌జీనే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దుర్గ గుడి, శ్రీకాళహస్తి ఆలయాల్లో ఎదురవుతున్న చిన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని దేవదాయ కమిషనర్‌ను ఆదేశించారు. నగరాలు, పట్టణాల్లో గ్రూప్ హౌస్‌లు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్రత్యేక గృహ సముదాయాలకు పైప్డ్ గ్యాస్ సరఫరాను విస్తరించేందుకు కంపెనీలు కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. పీఎన్‌జీ గ్యాస్ విస్తరణలో యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రతి జిల్లా నుంచి 15 రోజులకొక బ్యాచ్‌లో 100 మందిని తీసుకుని శిక్షణ అందించాలన్నారు. డ్వాక్రా మహిళల ద్వారా పీఎన్‌జీ ఉపయోగాలను వివరించేలా అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలని కోరారు.

# అది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే.. ఇవిగో 11 నిదర్శనాలు

ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సీఎం వివరించారు. "రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యాధులు రాకముందే గుర్తించి, నివారించేందుకు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు.గత జూలైలో కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, మార్చి 15 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా 42 రకాల వైద్య పరీక్షలను ప్రజల ఇళ్ల వద్దే నిర్వహించి, రిపోర్టులు అందిస్తామన్నారు. డాక్టర్ అపాయింట్‌మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ వంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఏఐ డాక్టర్ ద్వారా కూడా వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఒక ఏఐ డాక్టర్ ఉంటాడని స్పష్టం చేశారు.వైద్య ఖర్చుల భారం నుంచి కుటుంబాలను గట్టెక్కించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది వైద్యరంగానికి రూ.19,305 కోట్లు కేటాయించామని, 15వ ఆర్థిక సంఘం నుంచి దేశంలోనే అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు సాధించామని గుర్తుచేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల విలువైన వైద్యం, ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 లక్షల వరకు ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు.ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటామని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సీఎం అన్నారు. సమర్థ నీటి నిర్వహణతో భూగర్భ జలాలను పెంచగలిగామని, దీనికి అన్నమయ్య జిల్లానే నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం చర్యలతో అక్కడ భూగర్భ జలాలు 8.5 మీటర్లు పెరిగి, పచ్చదనం పెరిగిందన్నారు. రాష్ట్రమంతా తీవ్ర ఉష్ణోగ్రతలు ఉంటే, అన్నమయ్య జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గాయని, పిడుగురాళ్లలో 49 డిగ్రీలు నమోదైతే, అన్నమయ్యలో 40 డిగ్రీలే ఉందని నివేదికలను ఉటంకించారు.సాగునీటి ప్రాజెక్టులపై సంకల్పంతో పనిచేస్తున్నామని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తామో క్యాలెండర్ విడుదల చేశామని చంద్రబాబు తెలిపారు. నీవా పనులు పూర్తిచేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తెస్తామని, కల్యాణి డ్యాంకు కూడా నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. గాలేరు-నగరి, మల్లెమడుగు, సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్ వంటి ప్రాజెక్టుల పూర్తికి గడువులను ప్రకటించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు.

చిత్తూరు జిల్లా కండ్రిగలో జరిగిన సంజీవని ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 11 విషయాలు చెబుతానంటూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన 11 అరాచక, విధ్వంసకర ఘటనలను ఏకరువు పెట్టారు. ఈ నిర్వాకాల వల్లే వైసీపీని తాను 'గొడ్డలి పార్టీ' అని పిలుస్తున్నానని, ఆ పార్టీ ముమ్మాటికీ గొడ్డలి పార్టీనేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీలకు చోటులేదు... సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం... గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

1. వివేకా హత్య, నాటకాలు - అంతిమ లబ్ధిదారు ఎవరో ప్రతి ఒక్కరికీ తెలుసు
2. కోడికత్తి డ్రామా... గులకరాయి డ్రామా... ప్రజలను మోసం చేసే ఎత్తుగడ.
3. దళిత డ్రైవర్ సుబ్రమణ్యం హత్య, డోర్ డెలివరీ- నిందితుడికి వైసీపీ అండదండలు.
4. మాస్క్ అడిగిన దళిత డాక్టర్ పై దాడి -- వేధించి ప్రాణాలు తీసిన వైసీపీ ప్రభుత్వం.
5. కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు -- ఆస్తి ఇవ్వకుండా తల్లికి, చెల్లికి అన్యాయం.
6. హిందూ దేవుళ్లపై అకృత్యాలు, అపవిత్ర కార్యక్రమాలు, కుట్రలు... తప్పుడు ప్రచారాలు.
7. పోలవరం, అమరావతి, పెట్టుబడులు, అభివృద్ధిపై గొడ్డలి పార్టీ వేటు.
8. నందం సుబ్బయ్య, చంద్రయ్య, జల్లయ్యల పీకలు కోసేంత రక్త దాహంతో వైసీపీ.
9. గంజాయి బ్యాచ్ లకు ప్రోత్సాహం...రప్పా రప్పా రంకెలు...జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలు.
10. కారు కింద సొంత కార్యకర్త సింగయ్యను తొక్కించారు...కడపలో పెద్ద దస్తగిరిని చంపేశారు.
11. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుకు రోజుకో నాటకం. పాస్టర్లతో దాడి డ్రామాలు... అంటూ చంద్రబాబు పాయింట్ల వారీగా వివరించారు. అనంతరం సీఎం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సంబంధించిన రూ.99.55 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. యాదగిరిగుట్ట క్షేత్రాన్ని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కొండ సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆడ్లూరి లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేలు, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, దేవస్థానం అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట దేవస్థాన అభివృద్ధిలో భాగంగా సీఎం పలు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.43.80 కోట్లతో వేద పాఠశాల నిర్మాణం, రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణం, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి పైకప్పు నిర్మాణం, రూ.1.35 కోట్లతో రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణం, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాళ్లు, దీక్షాపరులు సదనం నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు మరింత సౌకర్యాలు కలగనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# ఒక్కొక్కరికి ఒక్కో ప్రైవేటు చాపర్.. ఒక్కో ప్రైవేటు విమానం

ఎయిర్ పోర్టులకు వెళ్లి చూస్తే 3 విమానాలు, 3 చాపర్‌లు కన్పిస్తాయి. ఇంధన పొదుపు పేరిట వాళ్లు చెప్పేవన్నీ సోది కబుర్లే. ఇవేమీ వాళ్లకు వర్తించవు. ఆ సోది వినమని ప్రజల చెవిలో పువ్వులు పెడతారు' అని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి (మీడియా వ్యవహారాలు) పూడి శ్రీహరి అరెస్టుపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు వైఎస్ జగన్ బదులిస్తూ.. 'ప్రజాస్వామ్యంలో ఏదైతే విత్తుతామో అవే పండుతాయి. మీరు ఈ పొద్దున ఏం చేస్తున్నారో రేపొద్దున ఇవన్నీ వాళ్లకు చుట్టుకుంటాయి. ఈ రాష్ట్రంలో ప్రతి పోలీస్ సోదరుడికి విజ్ఞప్తి చేస్తున్నా.. చంద్రబాబు ప్రలోభాలకు లొంగి, చంద్రబాబుపై భయంతోనో ఆయన చెప్పినట్టు చేయకండి. వీటన్నిటిపై విచారణలు జరుగుతాయి. ఎవరెవరు తప్పులు చేశారో ఆ తప్పులపై విచారణ జరుగుతుంది. ఆ తప్పులు చేసిన అధికారులందర్నీ చట్టం ముందు నిలబెడతాం. రిటైరైనా, సప్తసముద్రాల అవతల ఉన్నా తీసుకొస్తాం. లుకౌట్ నోటీసులు కూడా ఇచ్చి తీసుకొస్తాం. గవర్నెన్స్‌లో ఉన్నవాళ్లు కచ్చి తంగా వేసే ప్రతి అడుగు రేపొద్దున అదే తమకు చుట్టుకుంటే ఎలా అనేది ఆలోచన చేయాలి. అడుగులు వేయాలి. ఇప్పుడు దేవుడిచ్చి న అవకాశం ప్రజలకు మంచి చేయమని చంద్రబాబును ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టారు. ఆ స్థానాన్ని ప్రజలకు మంచి చేసేందుకు ఉపయోగించాలే తప్ప కక్ష తీర్చుకునేందుకు, లేకపోతే మీకు వ్యతిరేకంగా మాట్లాడితే వారిపై తప్పుడు కేసులు పెట్టి వాళ్ల జీవితాలను నాశనం చేయాలని చూడటం దుర్మార్గం. అందుకే పోలీసులకు కూడా చెబుతున్నా రేపొద్దున మీరు ఇరుక్కుంటారు. చంద్రబాబు ప్రలోభాలకు లొంగవద్దు' అని స్పష్టం చేశారు. పవన్‌కళ్యాణ్ హోం మంత్రి అమిత్‌షా వద్దకు వెళ్లారని, జగన్‌ని ఇబ్బంది పెట్టాలని చూశారని ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ చెప్పిన విషయాన్ని మీడియా ప్రతినిధులు వైఎస్ జగన్ వద్ద ప్రస్తావించగా.. 'అది ఆయన(అమిత్‌షా) చూసిన, తెలిసిన అనుభవంతో చెబుతున్నారు. ఆయన చంద్రబాబును చూశారు. జగన్‌ను చూశారు. ఇప్పుడు చంద్రబాబు పాలనను చూస్తున్నారు. జగన్ చేసిన పాలన చూశారు. ఆయనే కాదు ప్రజలంతా చూశారు. అందుకే ఎవరి నోటినుంచి అయినా ఇవే మాటలు వస్తాయి' అని స్పష్టం చేశారు. 'తమిళనాడులో టీవీకే అధ్యక్షుడు విజయ్ మీ ఫోటో పెట్టుకుని ప్రచారం చేయడంతో అధికారంలోకి వచ్చారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది కదా' అని మీడియా ప్రతినిధులు వైఎస్ జగన్ వద్ద ప్రస్తావించగా.. 'ఆయన రాష్ట్రంలో ఆయనకు ఎక్కువ పలుకుబడి ఉంటుందిగానీ జగన్‌కు ఎలా ఉంటుంది' అని అన్నారు. సీఏల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ట్యాక్స్ లు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణల్లో సీఏల అవసరం చాలా ఉందన్నారు. సీఏలు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని, వ్యాపారాలను బలోపేతం చేసేవారిగా కూడా ఉండాలని సూచించారు. దేశ అభివృద్ధిలో సీఏల పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. పిల్లల ఎదుగుదల కోసం తమ తల్లిదండ్రులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువవద్దని కేటీఆర్ కోరారు. అనంతరం సీఏ గ్రాడ్యుయేట్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్ లో షేర్ చేశారు.80 శాతం పంట కొనుగోలు పూర్తిచేసినంటున్నరు. సివిల్ సప్లయ్ మంత్రి 50 శాతం అని చెప్తున్నరు. ఎవరిది నిజం? చెప్పిన మాటపై నిలబడే వారైతే వెంటనే వడ్లు, మక్కలు, వేరుశనగ, ఇతర పంటల వారీగా లెక్కలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయండి. రాష్ట్రమంతా కోటిన్నర టన్నుల ధాన్యం పండితే మీరు కొన్నదెంత తెలంగాణ సమాచారంముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్టు 80 శాతం పంట కొనుగోలు పూర్తయిందని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. రాష్ట్రంలోని ఏ కొనుగోలు కేంద్రానికైనా సరేనని, చివరికి సీఎం నియోజకవర్గం కొడంగల్‌కైనా వచ్చేందుకు రెడీగా ఉన్నామని, దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు గంద్ర వెంకటరమణారెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఆళ్ల వెంకటేశ్వర్లు, రేగా కాంతారావుతో కలిసి కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు.జ౯ఎ ఢ రాశీఖ్మిశ్రీ +బఊఎవంపంట కొనుగోలు సంక్షోభం, అన్నదాతలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను ఏకరువుపెట్టారు. మొన్నటి ప్రెస్‌మీట్‌లో సీఎం అబద్ధాలు చెప్పారని ఎండగట్టారు. ముఖ్యమంత్రి డబ్బు సంచులపై పెడుతున్న శ్రద్ధ ధాన్యం సంచులపై పెడుతారని ఆశించి బహిరంగ లేఖ రాశానని, కానీ దురదృష్టవశాత్తు ఆయన అబద్ధాలు చెప్పి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. కనీసం వచ్చే క్యాబినెట్‌లోనైనా పంట కొనుగోలు సంక్షోభంపై చర్చించాలని, రైతుల కష్టాలే ఏకైక ఎజెండాగా చర్చించాలని డిమాండ్ చేశారు.

# నాలుగు వారాల్లో సమస్యను పరిష్కరించుకోవాలి

పార్టీ దృష్టికి వచ్చిన విషయాలు, ఆరోపణలపై ఎమ్మెల్యేను పవన్ వివరణ అడిగినట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత విషయాలను కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని చక్కదిద్దుకొనేందుకు కొంత గడువు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా.. నాలుగు వారాల్లోగా చక్కదిద్దుకోవాలని పవన్ సూచించినట్లు సమాచారం. పోలవరం నియోజకవర్గంలోని పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.147 కోట్లు కేటాయించారు. ఆ పనుల పురోగతిపైనా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. పనుల సకాలంలో వేగంగా పూర్తి చేయకపోవడంపై పవన్ ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తానని, వ్యక్తిగత వ్యవహారాలు చక్కదిద్దుకుంటానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు బాలరాజు చెప్పారు. అటవీ, పర్యాటక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు కమిటీగా ఏర్పడి.. రాష్ట్రంలో అద్భుతమైన సందర్శనీయ ప్రాంతాలు ఏమున్నాయో గుర్తించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. సుమారు 200 ప్రాంతాలను గుర్తించి, అక్కడి సౌకర్యాల వివరాలు సేకరించి, ఐదు రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆ శాఖల ఉన్నతాధికారులతో ఎకో టూరిజం అభివృద్ధి అవకాశాలపై దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టూరిజం మంత్రి దుర్గేశ్‌తో కలిసి పవన్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలతో పాటు దేవాలయాలను దర్శించే భక్తులు, యాత్రికులకు భద్రత కల్పించాలన్నారు. దీనివల్ల 50 వేల మందికి ఉపాధి లభించడంతో పాటు పూర్తి భద్రమైన రాష్ట్రంగా ఏపీకి జాతీయస్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. 'విశిష్టత, ప్రత్యేకతలున్న గ్రామాలకు పర్యాటక శోభ తేవాలి. అక్కడ సౌకర్యాలు లేక చాలా మంది ఆసక్తి చూపడం లేదు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యాచరణ తయారు చేయాలి. ఈశాన్య రాష్ట్రాల పర్యటనకు వెళితే వారు ఇళ్లలోనే తగిన సదుపాయాలు కల్పిస్తారు. అతిథిని దేవుడిలా చూసుకుంటారు. అలాంటి విధానం మన గ్రామాల్లోనూ తీసుకురావాలి. పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని గ్రామాలను ఎంచుకుని, పర్యాటక అభివృద్ధి చేస్తే వాటి ముఖచిత్రం మారుతుంది.కర్నూలు జిల్లా కృష్ణ జింకలు, నల్లమలలోని బైర్లూటి, నెల్లూరు జిల్లాలో ఫ్లెమింగో పక్షులు.. ఇలా ప్రత్యేకతలను గుర్తించి, ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలి. వీటికి రూట్ మ్యాప్ రూపొందించాలి. ప్రకృతికి, వన్యప్రాణులకు ఇబ్బంది కలగకుండా 200 దర్శనీయ ప్రాంతాలను టూరిజం సర్క్యూట్‌గా తయారు చేయాలి. జూన్ 10లోపు వీటిపై ఎంవోయూలు చేసుకోవాలి' అని పవన్ సూచించారు.

# మహానాడు పండుగలా జరపాలి.. అందరం కలిసికట్టుగా పనిచేయాలి

ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడు సన్నాహకాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్ ఇంఛార్జ్‌లతో ఆయన ఆన్‌లైన్ ద్వారా సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈసారి మహానాడును 'స్త్రీ శక్తి మహానాడు' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నామని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.వాస్తవానికి ఈసారి మహానాడును నెల్లూరులో అత్యంత ఘనంగా మూడు రోజుల పాటు నిర్వహించాలని పార్టీ భావించింది. అయితే, అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునకు స్పందించి, ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడును రెండ్రోజులు నిర్వహించాలని నిర్ణయించినట్లు లోకేశ్ వివరించారు. దీని ప్రకారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ కేంద్రాల్లో వర్చువల్‌గా మహానాడు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో ఎల్‌ఈడీ టీవీ, స్పీకర్లు వంటి సాంకేతిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ మహానాడును క్లస్టర్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఒక మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని లోకేశ్ అన్నారు. "క్లస్టర్ ఇంఛార్జ్‌లకు ఎక్కువ బాధ్యత ఇవ్వాలన్నది పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశం. ఈ వ్యవస్థ ద్వారానే మనం ముందుకు వెళ్లాలి" అని ఆయన పేర్కొన్నారు. క్లస్టర్ పరిధిలోని కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) నుంచి బూత్ ఇంఛార్జ్‌లు, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల సభ్యుల వరకు అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. హాజరును 'మై టీడీపీ' యాప్ ద్వారా నమోదు చేయనున్నట్లు తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని లోకేశ్ గుర్తుచేశారు. ఇందుకు మహానాడును ఒక వేదికగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీలో వ్యక్తులు శాశ్వతం కాదని, వ్యవస్థే శాశ్వతమని, ఆ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకే క్లస్టర్ ఇంఛార్జ్‌లకు అవకాశం కల్పించామని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి పనితీరును 'మై టీడీపీ' యాప్ ద్వారా గుర్తిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లతో సమన్వయం చేసుకుంటూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి మహానాడును చారిత్రాత్మక విజయంగా నిలపాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, జోనల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# హోం మంత్రి అనిత నియోజకవర్గంలో హేయం

సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి అమానుష ఘటన జరగడం దారుణమని పేర్కొన్నారు. బాధిత బాలిక కుటుంబాన్ని ఇప్పటివరకు హోం మంత్రి పరామర్శించకపోవడంపై తప్పుపట్టారు. రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని చెప్పారు .పాయకరావుపేటలో 11 ఏళ్ల దళిత మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన రాష్ట్రాన్ని కలిచివేసింది. బాలికను దారుణంగా హింసించడంతో ఆమె గట్టిగా అరిచిందని, ఈ విషయం ఎవరితోనైనా చెబితే చంపేస్తామని బెదిరించినట్లు పోలీసుల ఫిర్యాదులోనే స్పష్టంగా ఉంది. ఇంత అమానుష ఘటన జరిగినా కూడా హోం మంత్రి ఎందుకు స్పందించడం లేదు? మహిళల భద్రత అంటే హోంమంత్రికి అంత నిర్లక్ష్యమా? మహిళలు, చిన్నారుల రక్షణను పూర్తిగా గాలికి వదిలేశారా? మ్యూజికల్ నైట్స్, వాలీబాల్, కబడ్డీ కార్యక్రమాలకు సమయం కేటాయించే హోం మంత్రి అనిత.. తన సొంత నియోజకవర్గంలో ఓ మైనర్ బాలికకు అన్యాయం జరిగితే పరామర్శించేందుకు మాత్రం సమయం దొరకలేదా? సింగపూర్ వెళ్లి ఆమె ఏమి నేర్చుకుని వచ్చారు?. వెన్నుపోటు పార్టీ ప్రభుత్వ హయాంలో మహిళలకు ఎక్కడా రక్షణ లేదు. ఇంట్లో ఉన్నా భద్రత లేదు.. స్కూల్‌కు వెళ్లినా భద్రత లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలపై దారుణాలు పెరుగుతున్నా ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం లేదు. ఈ రెండేళ్లలో చంద్రబాబు ఫెయిల్యూర్ సీఎంగా పేరు తెచ్చుకోగా, అనిత అసమర్థ హోంమంత్రిగా మిగిలిపోయారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లోనే 21 జిల్లాల్లో మహిళలపై నేరాలు విపరీతంగా పెరిగాయని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని ప్రభుత్వ సొంత సర్వేలో బయటపడింది. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. అధికారం లోకి వచ్చిన తర్వాత గంజాయిని వంద రోజుల్లో నిర్మూలిస్తామని ఎన్నికల ముందు నారా లోకేష్ ప్రకటించారు. కానీ రాష్ట్రంలో పరిస్థితులు పూర్తిగా అదుపు తప్పాయి. మదనపల్లెలో గంజాయి మత్తులో బాలిక హత్య జరిగినా హోం మంత్రి స్పందించలేదు. శ్రీకాకుళంలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగినా నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. పాయకరావుపేటలో 11 ఏళ్ల బాలికపై దారుణ ఘటన చోటుచేసుకోవడం అత్యంత బాధాకరం. అది కూడా హోం మంత్రి సొంత నియోజకవర్గంలోనే జరగడం దురదృష్టకరం. ఇటీవల విశాఖలో మహిళ హత్య ఘటన, విజయవాడలో గంజాయి ముఠాల భీభత్సం రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత దారుణంగా ఉన్నాయో స్పష్టం చేస్తున్నాయి. గంజాయి బ్యాచ్‌లు బహిరంగంగా తిరుగుతున్నా ప్రభుత్వం నియంత్రించలేకపోతోంది. శాంతిభద్రతలను కాపాడలేని ఈ ప్రభుత్వం ప్రజలకు ఏం ఉపయోగం? మహిళలపై జరుగుతున్న నేరాల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఫేక్ న్యూస్ ప్రచారంలో టీడీపీ, ఐటీడీపీ, ఎల్లో మీడియా ముందున్నాయి. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది.. గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోంది. మద్యం, గంజాయి మత్తులో మహిళలపై దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం అరికట్టలేకపోతోంది. మహిళలకు రక్షణ కల్పించాల్సిన పరిస్థితిలో చంద్రబాబు ఎక్కువ మంది పిల్లలను కనాలని చెప్పడం బాధాకరం. తల్లిదండ్రులు పిల్లలను ఎలా రక్షించుకోవాలి? ఎలా పోషించాలి?రాష్ట్రంలో దిశ వంటి వ్యవస్థ ఉంటే ఇలాంటి ఘటనలు జరిగేవి కావు.

# డోన్ లో మాజీ మంత్రి బుగ్గన మార్నింగ్ వాక్





పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేవీఎస్ పార్క్‌లో సందడి

ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి

**డోన్ టౌన్, మే 23,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని కేవీఎస్ పార్క్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం ఉదయం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు. తెల్లవారుజామునే పార్క్‌కు చేరుకున్న ఆయన కొంతసేపు నడుస్తూ కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పార్క్‌కు వచ్చిన స్థానిక ప్రజలను, యువతను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపై పార్టీ నాయకులతో చర్చించినట్లు సమాచారం. మాజీ మంత్రిని చూసేందుకు అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్క్‌కు చేరుకోవడంతో అక్కడ సందడి నెలకొంది. పలువురు ఆయనతో సెల్ఫీలు దిగుతూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డోన్ ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి షటిల్ విజేతలకు ఘన సన్మానం





**డోన్ టౌన్, మే 23,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని బుగ్గన శేషారెడ్డి షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 17న నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో డోన్ స్థానిక ఇండోర్ సభ్యులు 12 మంది విజయాలు సాధించడం విశేషం. ఈ సందర్భంగా విజేతలకు ఇండోర్ మెయింటెనెన్స్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చిన సుమన్, శ్రీనివాస్, వెంకట్రావు, డాక్టర్ అనూప్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పోస్ట్ ఆఫీస్ ట్రెజరర్ చైతన్య మనోరాజ్, పంచాయతీరాజ్ ఏఈ నారాయణ, మెడికల్ షాప్ నాగరాజు, శబరిష్, సమద్, జన, డాక్టర్ సూరజ్‌లతో పాటు ఇతర జిల్లాల్లో పథకాలు సాధించిన కానిస్టేబుల్ రషీద్, ఉప కార్యాలయ ఖజానా ట్రెజరర్ ప్రేమ్ కుమార్, ఎల్లనాద్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, శేగు లోకేష్‌లను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా, డోన్ జైలు సూపరింటెండెంట్ సురేష్, డాక్టర్ బాలచంద్రారెడ్డి, వ్యాపారవేత్తలు ఖాజా, రామాంజనేయులు హాజరై విజేతలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ ఇంతియాజ్ భాషా మాట్లాడుతూ జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను స్థానిక ఇండోర్‌లో నిర్వహించడం అభినందనీయమన్నారు. టోర్నమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, శేగు లోకేష్‌తో పాటు ఇండోర్ సభ్యుల కృషిని ప్రశంసించారు. ఇతర జిల్లాలకు వెళ్లే డోన్ క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఇండోర్ మెయింటెనెన్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇండోర్‌కు కీర్తి తీసుకొచ్చిన ప్రతి క్రీడాకారుడికి అభినందనలు తెలిపారు. 16 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఉచితంగా షటిల్ బ్యాడ్మింటన్ ఆడుకునే అవకాశం కల్పిస్తున్నామని, యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మాజీ కౌన్సిలర్ నాగేంద్ర, ఉపాధ్యాయులు సర్వజ్ఞ మూర్తి, జహీర్, మదన్ కరుణాకర్, రామకృష్ణ, ప్రిన్సిపల్ నాగరాజు, తదితర ఇండోర్ సభ్యులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ నోట్లను అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్





బాధితుడి ఫిర్యాదుతో వెలుగులోకి బాగోతం

పోలీసుల అదుపులో నిందితుడు వెంకటేశ్వర్లు

డబ్బు మార్పిడి చేయాలని ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్

**వెల్దుర్తి, మే 23, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో దొంగ నోట్ల వ్యవహారం స్థానికంగా కలకలం రేపింది. తక్కువ మొత్తానికి ఎక్కువ డబ్బు ఇస్తానంటూ ఆశ చూపించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సి బెళగల్ మండలం బాతోలి గ్రామానికి చెందిన గొల్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి "లక్ష రూపాయలు ఇస్తే మూడు లక్షల బ్లాక్ మనీ ఇస్తాను" అంటూ బాధితుడిని నమ్మించి మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్, క్రిష్ణగిరి ఎస్సై కృష్ణమూర్తి వెల్లడించారు. వారి కథనం ప్రకారం, వెంకటేశ్వర్లు అక్రమ మార్గంలో అధిక మొత్తంలో డబ్బు ఇస్తానని చెప్పి బాధితుడిని ఆకర్షించాడు. అతని మాటలను నమ్మిన బాధితుడు నగదు ఇచ్చిన అనంతరం వెంకటేశ్వర్లు అందించిన నోట్లను పరిశీలించగా అవి దొంగ నోట్లు అని గుర్తించాడు. తాను మోసపోయినట్లు తెలుసుకున్న బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వేగంగా స్పందించి నిందితుడు వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి దొంగ నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ యుగంధర్ మాట్లాడుతూ "సి బెళగల్ మండలం బాతోలి గ్రామానికి చెందిన గొల్ల వెంకటేశ్వర్లును రిమాండ్‌కు తరలించాం. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు వస్తుందనే ఆశతో ఇలాంటి అక్రమాలకు పాల్పడే వ్యక్తుల మాటలను ప్రజలు నమ్మకూడదు. ఎవరైనా అనుమానాస్పదంగా డబ్బు మార్పిడి చేయాలని ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని సూచించారు. ఈ ఘటనపై పోలీసులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# దేవరపల్లిలో 'భూగర్భ జలాల



పెంపు లక్ష్యంగా జలధార-జలహారతి

**పామిడి, మే 23 (సీమకిరణం న్యూస్) :** మండల పరిధిలోని దేవరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం 'జలధార జలహారతి' కార్యక్రమంపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో కె.తేజోష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జల సంరక్షణ పనులు, భూగర్భ జలాల పెంపుదలపై గ్రామస్థులకు, రైతులకు అవగాహన కల్పించారు.

భూగర్భ జలాల పరిరక్షణే ధ్యేయం:

ఈ సందర్భంగా ఎంపీడీవో తేజోష్ణ మాట్లాడుతూ.., గ్రామ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు, చెక్ డ్యాముల్లో త్వరితగతిన పూడికతీత పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో చెక్ డ్యామ్‌ల వంటి కొత్త నిర్మాణ పనులు (స్ట్రక్చర్ వర్క్స్) చేపట్టేందుకు దాతలు ఎవరైనా ముందుకు వస్తే.. స్వచ్ఛందంగా కట్టించేందుకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ పనుల వల్ల గ్రామానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని స్పష్టం చేశారు.

రైతులకు సాగునీరు.. కూలీలకు ఉపాధి:

జల సంరక్షణ పనుల వల్ల ముఖ్యంగా రెండు ప్రయోజనాలు ఉన్నాయని ఎంపీడీవో వివరించారు. పూడికతీత పనులు పూర్తి కావడం వల్ల రైతుల పొలాలకు సాగునీటి పారుదల సులువవుతుందని, అలాగే భూగర్భ జలాలు ఇంకిపోకుండా బోర్లు, బావులలో నీటి మట్టం గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. మరోవైపు, ఈ పనుల ద్వారా స్థానిక కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ బాలరంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మునీంద్ర, వీఆర్వో సునీతబాయ్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దన్న పాల్గొన్నారు. టీడీపీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## డోన్ పురపాలక సంఘం వారి విజ్ఞప్తి



**డోన్ టౌన్, మే 23,(సీమ కిరణం న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని దుకాణదారులు, మటన్, చికెన్, తోపుడు బండ్లు, వ్యాపారస్తులు మరియు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిలిపివేయాలని జూన్ 1వ తారీఖు నుంచి ఎవరైనా అమ్మకపుదారులు ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తే వారికి మొదటిసారి 5 వేల రూపాయలు జరిమానా విధించబడును అది మరలా పునరావృత్తమయితే 20000 రూపాయలు జరిమానా విధించడం జరుగునని తెలిపారు.

## ఘనంగా టిడిపి యువనేత ధర్మతేజ జన్మదిన వేడుకలు



**రేపల్లె, మే 23,(సీమకిరణం న్యూస్) :**రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం యువనేత యార్లగడ్డ ధర్మతేజ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆయన సోదరుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధర్, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ జివి నాగేశ్వరరావు, మంత్రి పిఏ సుబ్బారావు ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా సూర్యరాజు, కే రాము, వడ్డీ లక్ష్మోజీ, దేవగిరి రవిశంకర్, ఎన్ వి ఉమామహేశ్వరరావు, డొక్కు బుజ్జి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి జోనల్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డిని కలిసిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**(డోన్ ప్రతినిధి మే 22 (సీమకిరణం న్యూస్) :** ప్రొద్దుటూరులో తెలుగుదేశంపార్టీ జోనల్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,బేతంచేర్ల టిడిపి నాయకులు వై.శేషావలి చౌదరి

## మృతి చెందిన వ్యక్తికి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**పెద్దకడబూరు మే 23 (సీమకిరణం న్యూస్) :** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామం దళితవాడ అయినటువంటి ఎస్సీ కాలనీలో నివసించే జడ్పీహెచ్ హైస్కూల్ చైర్మన్ గుమ్మల స్వామిరాజు (50) శుక్రవారం ఎమ్మిగనూరులోనీ అన్నమయ్య సర్కిల్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ అంజనేయ, రాష్ట్ర బీసీ సాధికార కమిటీ మెంబర్ డిడ్డీకాటి మల్లికార్జున అలాగే తిక్కారెడ్డి తనయుడు దివాకర్ రెడ్డి శనివారం మృతదేహానికి నివాళులు అర్పించారు, అనంతరం వారు మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్సై ఆంజనేయులు హెచ్చరిక



**పెద్దవడుగూరు మే 23 (సీమకిరణం న్యూస్) :**మండలంలోని చిత్రచేడు, మొలకతాల్ల గ్రామాలలో శనివారం ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా పర్యటించి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, కక్షలు-కార్పణ్యాలతో గొడవలకు దిగేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయాలు, అక్రమ మద్యం, మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఎలాంటి సమాచారమున్నా వెంటనే పోలీసులకు చేరవేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'స్త్రీ శక్తి' యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకుని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన అవగాహన కల్పించారు. గ్రామాల్లోకి వచ్చే అపరిచిత, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే, ప్రస్తుత రోజుల్లో పెరిగిపోతున్న సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దని ఎస్సై ఆంజనేయులు ఈ సభల ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

